జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
ఆదివారం 28 సెప్టెంబర్ 2025 పేజీలు : 10



# పర్యాటక శాఖ పోటీల్లో ఐదుగురు దేవరకద్ర విద్యార్థుల ప్రతిభ

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభను చాటిన దేవరకద్ర కు చెందిన అయిదు గురు విద్యార్థినులు ప్రతిభను చాటారు. డి పి ఆర్ ఓ శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం మహబూబ్ నగర్ లోని కలెక్టరేట్ లోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ చేతుల మీదుగా ప్రతిభ చాటిన విజేతలకు బహుమతులను, ప్రశంసా నిర్వహించిన వ్యాస రచన పోటీలో 9వ తరగతి చదువుతున్న బి.గౌతమి ( జడ్పీ హెచ్ ఎస్ డోకూరు) ప్రథమ బహుమతి , 9వ తరగతి చదువుతున్న నౌషిన్ బేగం ( జడ్పీ హెచ్ ఎస్ గోపన్ పల్లి) కు ద్వితీయ బహుమతి లభించింది.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన అధికారులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ నీటి మట్టం పరిశీలించారు కోయిలసాగర్ 5 గేట్స్ ద్వారా నీటిని విడుదల చేశారు. కోయిలసాగర్ డ్యామ్ గేట్ లు లు ద్వారా నీటి విడుదల చేసినందున, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు కౌకుంట్ల మండల కేంద్రం లో వాగు పరిశీలించడం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



*నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా నిర్వహించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ భవనంలో రానున్న స్థానిక సంస్థల (గ్రామపంచాయతీ) 2025, వార్డు సభ్యుల, సర్పంచ్ ఎన్నికలు, రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు,ఏఆర్ఓలకు స్టేజ్ 1,స్టేజ్ 2 ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో,అధికారుల నియామకంతో పాటు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల వినియోగం,ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు.*

# డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

: రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** విద్యార్థిని, విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ పై వివిధ శాఖల అధికారులతో నార్కోటిక్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడితే అందులోనుంచి బయటికి రావడం చాలా సమయం పడుతుందని అన్నారు. పాఠశాల, కళాశాలల్లో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలు చురుగ్గా పని చేయాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గురుకుల, పాఠశాలలు, కళాశాలలలో మాదక ద్రవ్యాలు పై ఉపాద్యాయులు నిరంతరం పర్యవేక్షించి ఎటువంటి డ్రగ్స్ వినియోగించిన పోలీస్ లకు సమాచారం అందించాలని అన్నారు. పాఠశాలల వద్ద చాక్ లెట్ రూపంలో డ్రగ్స్ సరఫరా చేసే ప్రమాదం ఉందని, ఇటువంటి జరుగకుండా పోలీస్ శాఖ, పాఠశాల యాజమాన్యాలు నిఘా, పర్యవేక్షణ చేయాలని



అన్నారు. విధ్యార్థులు ఎవరైనా డ్రగ్ కు అలవాటు పడుతున్నారా లేదా అని, వారి కదలికలను గమనించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విధ్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్ళు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని జరీనా బేగం, ఏ.ఎం.ఓ. దుంకుడు శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

: రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన అధికారులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ నీటి మట్టం పరిశీలించారు కోయిలసాగర్ 5 గేట్స్ ద్వారా నీటిని విడుదల చేశారు. కోయిలసాగర్ డ్యామ్ గేట్ లు లు ద్వారా నీటి విడుదల చేసినందున, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు కౌకుంట్ల మండల కేంద్రం లో వాగు పరిశీలించడం జరిగింది అల్లీపూర్ గ్రామము ఆత్మకూరు రోడ్ సి సీ



కుంట మండలం పరివాహక ప్రాంతాలను చెరువులను అక్కడి తహసీల్దార్స్ తో కలిసి పరిశీలించడం జరిగింది అలాగే స్థానిక ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రమాదపు ప్రాంతాలకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని అన్ని మండలాల అధికారులకు సూచనలు చేశారు.

# ప్రధాన మోడీ జన్మదిన స్ఫూర్తితో దివ్యాంగులకు సన్మానం కార్యక్రమం

-బీజేపీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య

-బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు దారాసింగ్

-మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ

**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు తలపెట్టిన సేవా పక్కాడ్ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు దివ్యాంగులకు సన్మానం కార్యక్రమం నిర్వహించింది శనివారం చిన్నంబావి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో దివ్యాంగులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల బిజెపి అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమాల భాగంగానే ఈ సన్మానాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర



నాయకుడు ధారాసింగ్, నాగర్‌కర్నూల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల ద్వారానే పార్టీ ప్రజల్లోకి చేరుకుంటుందని, దివ్యాంగుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కత్తి జానీ, నాయకులు గోపాల్ నాయుడు, గణేష్ రెడ్డి, ఉగ్ర నరసింహ, దాసరి నారాయణ, హిట్లర్ నరసింహ, తగరం నాగరాజు, వడ్డెమాన్ నిరంజన్, తగరం బాలకృష్ణయ్య, కత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొండారెడ్డిపల్లిలో మంత్రుల పర్యటన

-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** నేడు కొండారెడ్డిపల్లి గ్రామానికి రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి పర్యటిచనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.ఉ :12 గంటలకు మంత్రులు కొండారెడ్డి పల్లి గ్రామానికి చేరుకొని ప్రారంభోత్సవాలు చేస్తారని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని వంగూర్ మండలానికి చెందిన కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 91.71 కోట్ల వ్యయంతో 18 రకాల అభివృద్ధి పనులు మంజూరు చేసిందని, అట్టి అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపినారు. చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో తాగునీటి సరఫరా పథకాలు,రహదారి విస్తరణ, మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పాఠశాల భవనాల నిర్మాణం మరియు విస్తరణ, ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, విద్యుత్ సరఫరా సదుపాయాల మెరుగుదల, గృహ నిర్మాణ సంబంధిత సదుపాయాలు, పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభోత్సవం, నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ప్రారంభం, చిల్డ్రన్స్ పార్క్, వ్యాయామశాల, అభివృద్ధి, సంఘ భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన తదితరాలు ఉన్నాయి

## రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

-డి.హెచ్.పి.ఎస్ అధ్యక్షుడు కొమ్ము భరత్




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి పంట రైతాంగాన్ని ఎకరాకు 50 వేల చొప్పున చెల్లించి రైతులను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లను దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. శనివారం నాడు తాండూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో నష్టపోయిన రైతుల పంటపొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులకు పైగా పడుతున్న వర్షాల వల్ల పంట నష్టం వాటిల్లి రైతులు గగ్గోలు పడుతున్నారని తీవ్రమైన నష్టం వాటిల్లిందని ఎకరాకు 50 వేల పైగా పెట్టుబడి పెట్టి పత్తిని సాగు చేసిన రైతుల ఆశలన్నీ అడియాసలయ్యాయని, వర్షాలు వల్ల తీవ్ర నష్టం జరిగి ఇబ్బందులలో ఉన్నారని, ప్రభుత్వాలు రైతులకు ఏకరాకు 50,000 చొప్పున పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట కొమ్ము కృష్ణయ్య, డి శ్రీశైలం, నరసింహ, రైతులు దప్పు కృష్ణయ్య, ఉషన్న, మైసన్న, వెంకటయ్య ఉన్నారు.

# శాశ్వత పరిష్కారం కోసం కాలువ మంజూరు.

నిలిచిన నీళ్లను తొలగిస్తున్న సిబ్బంది.

త్వరలో కాలువ నిర్మాణం.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని ఉన్న 5వ వార్డు వాసవి ఫంక్షన్ హాల్ వెనక వర్షాలకు నీరు నిలిచి సైడు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. 5వ వార్డులో సైడు కాలువ లేక సమస్య ఉన్నదని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ పాష .తక్షణమే మున్సిపల్ కమిషనర్ దృష్టికి వార్డులో ఉన్న సమస్యను తెలియపరిచారు. మున్సిపల్ కమిషనర్ తక్షణమే సిబ్బందిచే ఐదో వార్డులో ఇండ్ల దగ్గర నిలిచిన నీళ్ల సమస్యను పరిష్కరించారు. ఐదో వార్డులో సైడ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది త్వరలోనే కాలువ పనులను చేపడతామని మాట్లాడారు.వాసవి ఫంక్షన్ హాల్ వెనుక వార్డులో ఉన్న ప్రజలు ప్రభుత్వాన్ని కోరగా. వర్షపు నీటి వలన ఏలాంటి ఇబ్బంది ప్రజలకు కలగకుండా శాశ్వత పరిష్కారం కోసం



కాలువ మంజూరు అయిందని. త్వరలో కాలువ నిర్మాణం చేపడుతామని ప్రజలకు హామీ ఇచ్చారు ఖాదర్ పాషా ప్రకటన ద్వారా తెలిపారు.

# పూర్తికాని ఎంగంపల్లి ఎత్తిపోతల పథకం శిలా పథకానికి అంకితం.

భూములకు నీళ్లు అందిస్తారని రెండు గ్రామాల ప్రజలు ఎదురుచూపులు.

40 సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని ఎత్తిపోతల పథకం.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.** 40 సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని ఎం గంపల్లి ఎత్తిపోతల పథకం శిలాపథకానికి అంకితమైన ఎత్తిపోతల పథకం. కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామ సమీపంలో ఉన్న ఎం గంపల్లి ఎత్తిపోతల పథకం బ్రిడ్జి స్థితుల వ్యవస్థకు గురిఅయినది, ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చిన్న నీటిపారుదల శాఖ నాగర్ కర్నూల్ ఎంగంపల్లి ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేశారు. తేదీ 1-19-1994. సంవత్సరము బుధవారం రోజు శంకుస్థాపన చేసిన డాక్టర్ పి శంకర్రావు చిన్న నీటిపారుదల శాఖ మరియు భూగర్భ జలాల శాఖ మంత్రి. ఎత్తిపోతల పథకాన్ని శంకుస్థాపన చేసి శిలా పథకం వేశారు. కానీ నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు ఎత్తిపోతల పథకం ఉన్నది, 1994 సంవత్సరంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఉన్నారు. ఎమ్మెల్యేగా స్వర్గీయ కొత్త రామచంద్రరావు ఉన్నారు వారి ఆయములో 25 లక్షల రూపాయలతో ఎం గంపల్లి ఎత్తిపోతల పథకాన్ని శంకుస్థాపన చేశారు. తదుపరి 2007 సంవత్సరంలో కొల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన జూపల్లి కృష్ణారావు ఎత్తిపోతల పథకానికి 35 లక్షల రూపాయలు శాంక్షన్ చేసి మోటార్లు పైపులు పనులు చేశారు, అనంతరం ఎత్తిపోతల పథకం కింద 500 ఎకరాలకు సాగునీరు అందే విధంగా రూపకల్పన చేశారు కానీ ఫలితం లేకుండా పోయినది. 300 మంది రైతులకు సాగునీరు అందుతుందని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా రెండు గ్రామాల రైతులు. కొల్లాపూర్ తాలూకా ప్రజలు జూపల్లి కృష్ణారావును ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి మూడుసార్లు మంత్రి పదవి కూడా వచ్చింది. ఎత్తిపోతల పథకానికి రెండు గ్రామాల రైతులు 300 మంది రైతుల భూములకు సాగునీరు లేక బంగారు పంటలు పండించే భూములను బిడు భూములుగా మిగిలిపోయాయి, తదుపరి ఎత్తిపోతల పథకానికి ఉన్న మోటర్లు పైపులు అన్నింటిని పాత్ర ఇనప సామానులకు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి అమ్ముకున్నారు. అనంతరం నెల కిందట కురిసిన భారీ తుఫాను వర్షాలు పడటం వలన ఎత్తిపోతల పథకం బిర్జి కుప్పకూలిపోయినది. ఎం గంపల్లి ఎత్తిపోతల పథకము పూర్తి చేసి ఉంటే రైతుల పొలాలకు సాగునీరు వచ్చేది 500 కుటుంబాలకు జీవనాధారం ఉండేది. తదుపరి ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది ఎమ్మెల్యేలు మంత్రులు మారిన మా భూములకు నీళ్లు అందించే నాధుడే లేడు,



అనంతరం ఓట్లు వచ్చినప్పుడు మీ భూములకు నీళ్లు అందిస్తాము అని ఎన్నో మాయ మాటలు చెప్పి మా ఓట్లు వేయించుకొని, గెలిచిన తర్వాత మళ్లీ మా భూముల వైపు కానీ మా వైపు కానీ పలకరించిన నాథుడే లేడు, తదుపరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఎత్తిపోతల పథకానికి మాత్రం మోక్షం లేదు. ఎత్తిపోతల పథకం బిర్జి కూలిన విషయాన్ని తెలుసుకొని రాష్ట్రం నుంచి నీటి పారుదల శాఖకు సంబంధించిన అధికారులు వచ్చి కూలిపోయిన ఎత్తిపోతల పథకం బ్రిడ్జిని పరిశీలించి వెళ్లిపోయారు. అయినా ఇంతవరకు ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు అందించే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాలేదు. మల్లేశ్వర గ్రామ సమీపంలో ఉన్న కృష్ణమ్మ నది ఒడిలో ఉన్న ఎత్తిపోతల పథకం ప్రయోజనం లేకుండా వృధాగా మిగిలిపోయింది. పక్కన కృష్ణమ్మ నది ఉన్న భూములకు అందని నీళ్లు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము స్పందించి కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి ఎత్తిపోతల పథకానికి నీళ్లు వచ్చే విధంగా పనులు చేపట్టి రైతులకు పంటలు పండించే విధంగా సదుపాయాలు కల్పించాలని రెండు గ్రామాల రైతులు ప్రభుత్వాన్నికి మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఎత్తిపోతల పథకానికి నీళ్లు వచ్చే అవకాశం కల్పించి రైతుల పొలాలకు పంటలు పండించుకునే విధంగా సహకరించాలని. గ్రామాల రైతులు బోయ బలరాముడు. తెలుగు శ్రీనివాసులు. బోయ కృష్ణయ్య. బోయ నాయుడు. రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు.

## పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో గ్రామాన్ని అన్ని విధాల పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికులకు తన వంతుగా ఏదో చేయాలన్న ఉద్దేశంతో గ్రామానికి చెందిన వై.చంద్రకాంత్ అనే సామాజిక కార్యకర్త దసరా పండుగను పురస్కరించుకొని తన సొంత ఖర్చులతో పండుగ కానుకగా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నంబి,హనుమంతు,తిమ్మారెడ్డి, చంద్రప్ప,వెంకటయ్య,అంజప్ప, శ్రీనివాస్, హనుమంతు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లలితా దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనం.



**కొల్లాపూర్.సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి** పట్టణ కేంద్రంలో మహబూబ్ ఫంక్షన్ హాలు పక్కన ఉన్న శమీ వృక్షం కింద మండప ఆవరణలో ఆరువ రోజు లలితా దేవి అవతారంలో కొల్లాపూర్ ప్రజలకు భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు అమ్మవారు గురు విష్ణు గురు బ్రహ్మ గురు మహేశ్వర ఆ దేవుళ్ళకే దర్శన భాగ్యం కల్పించిన లలితా దేవి అమ్మవారు. అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తీసుకువచ్చిన పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. కొల్లాపూర్ ప్రజలను పాడిపంటలు చేసే వ్యాపారాలు సుఖశాంతులతో పిల్ల పాపలతో చల్లగా ఉండాలని దీవించు తల్లి అని వేడుకున్న అధిక సంఖ్యలో భక్తులు. మహిళలు చిన్నారులు అమ్మవారికి మహిళలు కుంకుమార్చనలూ నిర్వహించారు. భక్తులు అన్న భోజనాలు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో. ఆలయ కమిటీ అర్చకులు. మహిళలు. భక్తులు. తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి అవతారంలో వాసవి మాత..



**దేవరకద్ర సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన శనివారము వాసవి మాత వెంకటేశ్వర స్వామి అవతారంలో భక్తులకో దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక శాఖ పోటీల్లో ఐదుగురు దేవరకద్ర విద్యార్థుల ప్రతిభ..




అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం..



**దేవరకద్ర సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభను చాటిన దేవరకద్ర కు చెందిన అయిదు గురు విద్యార్థినులు ప్రతిభను చాటారు. డి పి ఆర్ ఓ శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం మహబూబ్ నగర్ లోని కలెక్టరేట్ లోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ చేతుల మీదుగా ప్రతిభ చాటిన విజేతలకు బహుమతులను, ప్రశంసా నిర్వహించిన వ్యాస రచన పోటీలో 9వ తరగతి చదువుతున్న బి.గౌతమి ( జడ్పీ హెచ్ ఎస్ దోకూరు) ప్రథమ బహుమతి , 9వ తరగతి చదువుతున్న నౌషిన్ బేగం ( జడ్పీ హెచ్ ఎస్ గోపన్ పల్లి) కు ద్వితీయ బహుమతి లభించింది. అదేవిధంగా వక్తృత్వ పోటీల్లో నేహా తబస్సుం ( యం పి హెచ్ ఎస్ ఉర్దూ మీడియం,దేవరకద్ర) కు ప్రథమ బహుమతి, పదవ తరగతి విద్యార్థి సాయి ప్రియ ( జడ్పీ హెచ్ ఎస్ దోకూరు) కు ద్వితీయ, తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఆర్. స్వప్న ( జడ్పీ హెచ్ ఎస్ దోకూరు ) కు తృతీయ బహుమతి లభించింది. ప్రతిభ చాటిన విద్యార్థినులు జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి పి ఆర్ ఓ శ్రీనివాసులు, విద్యాశాఖ కు చెందిన సి యం ఓ సుధాకర్ రెడ్డి ల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ఆయా పాఠశాలల గైడ్ ఉపాధ్యాయులు శ్రీపాల్ రెడ్డి, అబ్దుల్ సలాం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా స్థాయిలో ప్రతిభను చాటి బహుమతులను ప్రశంసా పత్రాలను అందుకున్న విద్యార్థులను యం ఈ ఓ బలరాం, స్కూల్ కాంప్లెక్స్ జి హెచ్ యం కె.నాగేంద్రమ్మ, జడ్పీ హెచ్ ఎస్ గోపన్ పల్లి జి హెచ్ యం అబ్దుల్ హాక్, ఉర్దూ మీడియం పాఠశాల హెచ్ యం అబ్దుల్ సలాం తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబం

**గద్వాల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ శక్తి పీఠం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీమణి గీత,కూతురు నైమిశా,అల్లుడు సత్యనారాయణ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవ శక్తిపీఠం తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠం జోగులాంబ గద్వాల జిల్లాలోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులైన భార్య గీత,కూతురు నైమిశా,అల్లుడు సత్యనారాయణ రెడ్డిలకు ఆలయ అధికారులు,పూజారులు సాదర స్వాగతం పలికారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు మొదటగా బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో గణపతి పూజ స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జోగులాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.దర్శనానంతరం ఆలయ పూజారులు



వారికి ఆలయ విశిష్టత వివరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం ఇచ్చి అమ్మవారి పట్టు వస్త్రాలతో పాటు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ,మాజీ జెడ్పిటిసి సరితా తిరుపతయ్య, గద్వాల్ సంస్థాన వారసుడు కృష్ణ రాంభూపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ అంబ భవాని మాత ఆలయాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి

**దామరగిద్ద సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం ఆశన్ పల్లి గ్రామంలో శ్రీ అంబ భవాని మాత ఆలయం పునరనిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్ రాజేందర్ రెడ్డి



కుమారుడు యస్ అమృత్ రెడ్డితో ఆలయాన్ని సందర్శించారు. అనంతరం శ్రీ అంబ భవానిమాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైన్స్ షాపుల గెజిట్ విడుదల

-జిల్లా ప్రొహిబిషన్ ఆక్సైజ్ అధికారి



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా పరిధిలో గల 67 వైన్స్ షాప్స్ కు సంబంధించి 2025 -.2027 పాలసీ సంవత్సరానికి గెజిట్ ను విడుదల చేయడం జరిగినదని జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సయిజ్ శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. మొత్తం 67 వైన్స్ షాపులలో జిల్లా కలెక్టర్ ద్వారా గౌడ్స్, ఎస్.సి-ఎస్.టి లకు డ్రా ద్వారా కేటాయించడం జరిగింది. మొత్తం షాప్స్ 67 గౌడ్స్ రిజర్వుడ్ 09( 067, ఓపెన్ కేటగిరి 45,దరఖాస్తులు స్వీకరించు తేది 26. 09.2025 నుండి 18.10.2025 సాయంత్రం 5:00 వరకు.జిల్లా సమీక్రుత కార్యాలయం రూమ్ నెంబర్ 12 మొదటి అంతస్తు,మరియు ఎక్సయిజ్ కమీషనర్ కమీషనర్ కార్యాలయం హైదరాబాద్. డ్రా తీయు తేద 23.10.2025 ఉదయం 11గంటలకు,ప్రజావాణి మీటింగ్ హాల్, గ్రౌండ్ ఫ్లోర్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ కొల్లాపూర్ రోడ్,నాగర్ కర్నూల్ జిల్లా.ఇతర వివరాలకు జిల్లా ఎక్సైజ్ అధికారి: 8712658863 జిల్లా ఎక్సైజ్ కంట్రోల్ రూమ్: 7396116063 నాగర్ కర్నూల్ 8712658877, కొల్లాపూర్ 8712658876 తెలకపల్లి: 7075278858 కల్వకుర్తి, 8712658875 అచ్చంపేట 8712658874.

## ధూప దీప నైవేద్యాలకు కరువైన శివాలయం.

అర్చకులు లేక ఆగమైపోతున్న శివుడు.

పక్కల కృష్ణమునది ఉన్న కడువడు నీళ్ళు శివపార్వతులకు కరువు.



**కొల్లాపూర్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో పుష్కర ఘాట్ల దగ్గర ఉన్న శివుని గుడిలో శివునికి అభిషేకాలు ధూప దీప నైవేద్యాలు లేక శివాలయంలో శివుడు చిన్నబోయినాయుడు. మల్లేశ్వర గ్రామంలో గతంలో పుష్కరాల సందర్భంగా శివుని గుడిని 10 లక్షల రూపాయలతో నిర్మించారు.నాటి నుండి నేటి వరకు పూజలు అభిషేకాలు శివయ్యకు కరువయ్యాయి. గతంలో పుష్కరాలు జరిగినప్పుడు కొల్లాపూర్ స్థానిక ఎమ్మెల్యేగా జూపల్లి కృష్ణారావు ఉన్నారు, వారి హాయములోనే శివాలయాన్ని పది లక్షల రూపాయలతో శాంక్షన్ చేసి శివుని గుడిని నిర్మించారు,పుష్కర ఘాట్లు దగ్గరలో ఉన్న శివాలయాన్ని నాటి నుండి నేటి వరకు పట్టించుకున్న నాథుడే లేదు. గ్రామాన్ని కడుపులో పెట్టుకొని ప్రజలను పంటలను కాపాడుతున్నాడు శివయ్య . ఆ దేవునికి దేవాలయంలో పూజలు అభిషేకాలు లేక శివుడు సినబోయాడు. మంత్రి జూపల్లి కృష్ణారావు రెండుసార్లు మా గ్రామానికి వచ్చి పెద్ద గుట్టను పరిశీలించారు. శివుని గుడి ముంగటి నుండే పెద్దగుట్టకు వెళ్లారు. శివాలయం పరిస్థితి కూడా తెలుసు. ఇప్పటికైనా మంత్రి స్పందించి శివాలయంలో పూజలు పాలాభిషేకాలు రోజు నడిచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అర్చకులను ఏర్పాటు చేసి శివపార్వతులకు రోజు పూజలు జరగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గ్రామ ప్రజలు మొరపెట్టుకున్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్

**బాపూజీ జయంతి వేడుకలు**

**-పాల్గొన్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** స్వాతంత్ర సమరయోధుడు మరియు తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ, జయంతి వేడుకలు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ నాన్ ముల్కీ ఉద్యమంలో,మరియు తెలంగాణ ఉద్యమం కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో తన మంత్రి పదవిని కూడా రాజీనామా చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనకు కోసం నాలుగు దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉండి రాష్ట్ర సాధనకు కృషి చేసిన వ్యక్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పాలెం వెంకన్న దేవాలయంలో ఘనంగా దుర్గామాత పూజలు

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధి లోని పాలెం గ్రామంలోని అలవెల్మంగ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో6వ, రోజు శనివారం శ్రీ దుర్గమాతను బాలత్రిపుర సుందరిగా అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు.కుంకుమార్చన, లక్షదీపార్చన,అనంతరం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలు ఆదిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు శాస్త్రోక్తంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళమండలి సభ్యులు రాజేశ్వరి, శారద, రజిత, ఓరుగంటి, సుమలత, పద్మ, జ్యోతి, రాజేశ్వరి, ఫ్రెండ్సయూత్ సభ్యులు, ఆనంద్, ఆనంద్ సింగ్, నీలాధర్,ఈశ్వర్ సింగ్, వెంకటేష్, సన్నీ, బిళ్ళకంటి వినయ్, అల్లోజీ, విఠల్ సింగ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా నిర్వహించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ భవనంలో రానున్న స్థానిక సంస్థల (గ్రామపంచాయతీ) 2025, వార్డు సభ్యుల, సర్పంచ్ ఎన్నికలు, రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు,ఏఆర్ఓలకు స్టేజ్ 1,స్టేజ్ 2 ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో,అధికారుల నియామకంతో పాటు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల వినియోగం,ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని బాధ్యతతో విధులు నిర్వర్తించాలని బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల వినియోగంతోనే ఎన్నికలు జరగనున్నాయని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో అవసరమైన సామాగ్రి సిద్ధంగా ఉంటుందని, ఎటువంటి సందేహాలు ఉన్నా శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు.పంచాయతీ రాజ్ చట్టం 2018 మరియు ఎన్నికల సంఘం హ్యాండ్‌బుక్‌లోని మార్గదర్శకాలను అనుసరించి జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని అధికారులు ఆదేశించారు.నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఆమోదం, తిరస్కరణ వంటి దశలు అత్యంత కీలకమని,ఆర్వోలు జాగ్రత్త వహించాలన్నారు. సొంత నిర్ణయాలు తీసుకోకుండా పారదర్శకంగా వ్యవహరించాలని,పొరపాట్లు జరిగితే చట్టపర చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి ఉద్యోగి ఎన్నికల సంఘం జారీ చేసిన హ్యాండ్‌బుక్, నిబంధనలను పాటించాలని,పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే 786 మంది ఉద్యోగస్తులకు శిక్షణ తరగతులను నిర్వహించారు.శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు,డిప్యూటీ సీఈఓ,ట్రైనర్ గోపాల్ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డోకూర్ గ్రామంలో అమ్మవారికి భక్తి శ్రద్ధతో పూజలు..



**దేవరకద్ర సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని డోకూరు గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారము అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక సింగల్ విండో చైర్మన్ నరేందర్ రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అక్కడున్న అర్చకులు వారు అమ్మవారికి పూజలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారి విగ్రహం ముందు బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు, మహిళలు పిల్లలు పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..



**దేవరకద్ర సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారము కొండ బాపూజీ లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారులు ఘనంగా జరుపుకున్నారు. దీపిక, పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించి స్వాతంత్ర ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేశారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద 7 గేట్లు ఓపెన్..

ప్రాజెక్టు వద్ద సందర్శకుల తాకిడి..



**దేవరకద్రసెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లాలోని మధ్యతర హ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద శనివారం అధికారులు 7గేట్లు ఓపెన్ చేశారు. తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్నందుకు ప్రాజెక్టులో రోజు రోజుకు నీటిమట్టం పెరగడం వల్ల అధికారులు గేట్లు ఓపెన్ చేయడం జరిగింది. ప్రాజెక్టు చుట్టుపక్కల ఉన్న ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. దసరా సందర్భంగా సాగర్ కు సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రాజెక్టు వద్ద పోలీసులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రాజెక్టు వద్ద ఎవరు కూడా సెల్ఫీ ఫోటోలు దిగరాదని అధికారులు సూచించారు.

# ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఇంఛార్జీ ప్రిన్సిపాల్ జడ్జి కె.కళ్యాణ్ చక్రవర్తి**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27.** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో శనివారం నాడు ప్రజా సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరించుకునేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లీగల్ ఎయిడ్ క్లినిక్ అందించే ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంఛార్జీ ప్రిన్సిపాల్ జడ్జి కె.కళ్యాణ్ చక్రవర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా అన్నారు. జాతీయ.రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు హన్వాడ మండలం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను వారు ప్రారంభించారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన న్యాయ సేవ అవగాహన సదస్సులో జడ్జి మాట్లాడుతూ. ప్రజలకు సత్వర న్యాయం అందేలా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. మండల కేంద్రంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రజలకు న్యాయ సేవలను అందించడం జరుగుతుందని పరిష్కారమయ్యే సమస్యలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని అన్నారు. చిన్నచిన్న తగాదాలతో కోర్టులలో కేసులు వేసుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలు సమయం వృధా సంస్థ ప్రజలకు వివిధ రూపాల్లో న్యాయ సేవలు అందిస్తూ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు చట్టాలపై కనీస అవగాహన అవసరం అన్నారు. అందుకోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలకు సత్వర న్యాయం.ఉచిత




న్యాయ సహాయం అవగాహన సదస్సుల నిర్వహణ వంటి కార్యక్రమాల కోర్టులు ప్రజల వద్దకు వస్తున్నట్లు తెలిపారు. హన్వాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ లో సమస్యలపై వచ్చే ప్రజలకు న్యాయ సహాయంతో పాటు న్యాయపరమైన సూచనలు, సలహాలు అందించడం జరుగుతుందని, అందుకోసం పారా లీగల్ వాలంటీర్ యాదయ్య ను నియమించడం జరిగిందని తెలిపారు. ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను లీగల్ ఎయిడ్ క్లినిక్ పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. చట్టాలపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ రవిశంకర్. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి. తహసిల్దార్ కృష్ణ నాయక్. ఎంపీడీవో యశోదమ్మ ఎస్సై వెంకటేష్. డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ రవి నాయక్. యోగేశ్వర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం


**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్27:పర్యాటక రంగంలో నారాయణ పేట జిల్లాను అగ్రగామిగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లాలోని కృష్ణా మండలంలోని మూడ్ మల్ గ్రామం వద్ద గల బృహత్ శిలాయుగ నిలువు రాళ్ళ కట్టడములు దేశంలోనే అతి పెద్దవని,ఈ బృహత్ శిలాయుగ కట్టడాలు 3 వేల సంవత్సరాల పూర్వం నిర్మించినవని, ఈ మూడ్ మల్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె చెప్పారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని అన్నారు. నిలువు రాళ్లకు యునెస్కో శాశ్వత గుర్తింపు లభిస్తే మాత్రం ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానం వీటికి దక్కుతుందన్నారు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వీటికి ఆకర్షించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని,పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని, పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు. గత మార్చిలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిలువు రాళ్ళ ను పరిశీలించారని, ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా తీర్చిదిద్దేందుకు ఆదేశించడం జరిగిందని, ఈ ప్రాంతంలో లే అవుట్ తో పాటు ఒక మ్యూజియం, అన్ని వసతులతో కూడిన కాటేజ్ లను నిర్మించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. నిలువు రాళ్ళ పరిరక్షణ, వసతి సౌకర్యాల



ఏర్పాటుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా ఎలా అభివృద్ధి చేయాలి? ఏమేమి సౌకర్యాలు కల్పించాలనే యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్తామని కలెక్టర్ చెప్పారు. మూడుమల్ నిలువు రాళ్ళ గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియ జేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికి ప్రపంచ పర్యాటక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నుంచి వచ్చిన డా. ప్రవీణ్ రాజ్ మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టత ను, నిలువు రాళ్ళ వరసలను ప్రాచీన కాలంలో కాల గణనానికి ఉపయోగించి ఉంటారని, ఇక్కడ నక్షత్ర సప్తర్షి మండలం, సింహరాశి, ధ్రువ నక్షత్రం కనిపిస్తాయని, ఈ ఆధారాలు ప్రాచీన మానవుల ఖగోళ శాస్త్ర జ్ఞానాన్ని సూచిస్తాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఇటీవల పాఠశాల కళాశాల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రశంసా పత్రాలను నాట్య మండలి నేతృత్వంలో చిన్నారులు చేసిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకోగా నృత్యం ప్రదర్శించిన చిన్నారులను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన డిపిఆర్ఓ/ టూరిజం శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ ను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో జయసుధ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖలీల్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం,కలెక్టరేట్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ మహాచండీ దేవి అలంకారంలో వాసవి మాత



**మల్దకల్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్)** :దసరా నవరాత్రి ఉత్సవాలు 6వ,రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం అమ్మవారిని శ్రీ మహచండిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ రవి చైతన్య ప్రద్యుమ్నలు విశేష పూజలు, చండీహోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన, మంగళ హారతులు చేశారు. శనివారం పూజా దాతలు ఇస్కాల నరేందర్ వేముల మాణిక్య శెట్టి పల్లా విశాలాక్షి నరహరి సురేష్ కొత్త రాఘవేంద్ర పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ దేవాలయంలో లలిత త్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**మల్దకల్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు 6వ, రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం అమ్మవారిని శ్రీ లలిత త్రిపుర సుందరిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు శ్రవణ్ విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి పరమాన్నం నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన, మంగళ హారతులు చేశారు. శనివారం సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళామణులు,పిల్లలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగులకు చేయూత ముఖ్యమంత్రి సహాయనిధి



**కొల్లాపూర్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి.** మునిసిపల్ పట్టణంలో 11వ వార్డుకు చెందిన నూర్జహాన్ ఆరోగ్యం బాగాలేక నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించినారు. ఆ విషయం తెలుసుకున్న బిజ్జ రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి నాడు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ కు ఖర్చైనటువంటి బిల్స్ నూ కు దరఖాస్తు చేయించారు.నేడు వారి కుటుంబ సభ్యులకి. 35, 000 చెక్కు రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము బడుగు బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఆసుపత్రిలో చూపించుకోలేని నిరుపేద వారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి నిరుపేదలకు అందిస్తున్న సీఎం ఆర్ఎఫ్ నిధుల నుండి పేద ప్రజలకు సహకారం,11వ వార్డ్ ఇంచార్జ్ బిజ్జ రమేష్.ఆధ్వర్యంలో. బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో.మోజెర్ల గోపాల్, లచ్చి నాయుడు, మొట్టె శివకుమార్, డిష్ రవి, డి కృష్ణ, మారేడి మురళి. షాహిద్ పాషా.తదితరులు పాల్గొన్నారుబి .

# స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకండి..

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
టి యు డబ్ల్యూ జే ( ఐ జే యు) నూతన కమిటీ
సభ్యులకు ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడు డి మాధవరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిజాయితీ నిబద్ధతతో వార్తలను సేకరించాలని ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నా కొంద యాదవ్, కమల్ రెహ్మాన్, సహాయ కార్యదర్శి చిన్న రాజు, కోశాధికారి మన్యం,



జిల్లా కమిటీ సభ్యులు రమేష్, బాలరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చీర్ల ఆంజనేయులు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాజ్, కోశాధికారి అరుణ్, సంయుక్త కార్యదర్శి ఈశ్వర్ సాగర్, ప్రచార కార్యదర్శి ముంత రవి, అలీమ్, ఫారుక్ పటేల్, ముక్తార్, విష్ణు, చంద్రమౌళి, మన్యం, జియా, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాచా హరీష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, ఉపాధ్యక్షులు మహేష్ సింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# మోకాళ్లపై డైలీ వేజ్ హాస్టల్ వర్కర్లు నిరసన.

ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా పలుసార్లు మొరపెట్టుకున్నాం.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి.** జూనియర్ కళాశాల హాస్టల్స్ గురుకుల పాఠశాల సంబంధించిన డైలీ వేజ్ వర్కర్లు వేతనాలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి అనేకసార్లు లికిత పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా. స్పందించలేదని మరల మోకాళ్లపై డైలీ వేజ్ హాస్టల్ వర్కర్ల నిరసన చేపట్టారు. కొల్లాపూర్ నియోజక వర్గం జూనియర్ కళాశాల హాస్టల్ గురుకుల పాఠశాల సంబంధించిన డైలీ వర్కర్లు వేతనాలు చెల్లించాలని డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినూతన పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 64 జీవోలు రద్దు చేసి డైలీ వేజ్ వర్కర్లు పే స్కీం కింద కన్వర్ట్ చేసి జీతాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




కార్యక్రమంలో. డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల మనోభావాలను గుర్తించిన రేవంత్ సర్కార్

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి మోసం చేసింది
- బీసీ రిజర్వేషన్లకు అడ్డు తగిలితే పుట్టగతులు ఉండవు
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి జీవో జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల మనోభావాలను గుర్తించిందని బిసి పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయడంపై బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పోరాటం సాగిస్తున్న బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ స్వాగతిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం చూస్తుంటే బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు సగానికి పైగా తగ్గించి నట్టేట ముంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ బీసీల రిజర్వేషన్లపై ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై లెక్కలు తేల్చి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినా, ఆర్డినెన్స్ తీసుకొచ్చి గవర్నర్ కు పంపించిన కూడా



ఆమోదం తెలపడం లేదని దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్లపై అడ్డు తగిలితే ఏ పార్టీకైనా, ఏ వ్యక్తికైనా పుట్టగతులు ఉండవని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లపై అడ్డు తగిలినప్పటికీ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో విడుదల చేయడంపై బీసీలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, ఆర్థిక విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, నాయకులు నాగరాజు, నరేందర్ సాగర్, గంగాధర్ గౌడ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తు నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 27:అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 9 మంది స్పెషలిస్ట్ డాక్టర్స్ ద్వారా సుమారుగా228మంది కి శనివారం రోజున స్వస్తు నారి శ్వాసక్తి పరివార్ అభియన్ కార్యక్రమంలో ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది.గద్వాల జిల్లా వైద్య అధికారి డాక్టర్ సిద్ధప్ప,డాక్టర్ ఎంసిహెచ్ ప్రసునా రాణి.రామాంజనేయులు ఈ క్యాంపును పరిశీలించడం జరిగింది.ఇటిక్యాల పీహెచ్ సి ఇటిక్యాల ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.9 మంది స్పెషలిస్టు డాక్టర్ల ద్వారా ఏ రోగికి ఏ వైద్యుడు అవసరం ఉందో ఆ రోగికి ఆ వైద్యుడు పరీక్షలు చేయడం జరిగింది అనంతరం డాక్టర్లు రోగులకు వారికి ఉన్న వ్యాధిని బట్టి వారికి తగు జాగ్రత్తలు పాటించాలని తెలపడం జరిగింది.

## జిల్లా కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలు

-ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి డి.రమాకాంత్



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సేషన్స్ జడ్జ డి.రమాకాంత్ హాజరై బతుకమ్మకు పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మనం బతుకమ్మ ఉత్సవాలు జరుపుకుంటామని బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపద మాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారని అన్నారు. బతుకమ్మ ఒ అందమైన పూల కుప్ప అని వివిధ ప్రత్యేకమైన కాలానుగుణ పువ్వులతో పెర్చి బడి ఉంటుందని, వాటిలో ఎక్కువ భాగం ఔషధ విలువలతో ఆలయ గోపురం ఆకారంలో ఏడు కేంద్రీకృత పొరలలు ఉంటాయిని, బతుకమ్మ మహాలయ అమావాస్యన రోజున ప్రారంభమై తొమ్మిది రోజుల అనంతరం సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని అన్నారు. కార్యక్రమం అనంతరం కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి చేతుల మీదుగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభం చేసారు. ఈ కార్యక్రమంలో నసీమ సుల్తానా సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఎన్. వెంకట్రాం సీనియర్ సివిల్ జడ్జ్, శృతి దూత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, కుమారి ఎన్. శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కాంతారావు,బార్ సెక్రెటరీ ఎం. మధుసూదన్ రావు, న్యాయవాదులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు దేశ చరిత్రలోనే తలమానికం

- కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం
- రిజర్వేషన్లను అడ్డుకుంటే ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదు
- విలేకరుల సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** దేశ చరిత్రలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం అభినందనీయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే కాక తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు పేద ప్రజల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జో డో యాత్ర సందర్భంగా కాశీ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర ద్వారా దేశంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అడుగు అడుగున ప్రజలతో మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కుశలంగా నిశితంగా పరిశీలించిన రాహుల్ గాంధీ తోపాటు సోనియాగాంధీ కామారెడ్డి ఎన్నికల బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ లో భాగంగా చేస్తున్న ఇచ్చిన హామీ మేరకు మాటకు కట్టుబడి 42% రిజర్వేషన్ అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కొంతమంది టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన బిసి వ్యతిరేకవాదులు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో చేసిన తీర్మానానికి సహకరించకుండా బీసీ బిల్లు ప్రవేశపెట్టకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా బిజెపి పార్టీ నాయకులు తెలంగాణ నుంచి గెలుపొందిన 8 మంది ఎంపీలు బీసీల పట్ల చిత్తశుద్ధి చూపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే బీసీలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలను ఈ రాష్ట్ర ప్రజలు పార్లమెంటుకు పంపిస్తే బిజెపి ఎంపీలు ఢిల్లీలో ఐ డ్రామా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీసీల రిజర్వేషన్ బిల్లును ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసినా కూడా టిఆర్ఎస్ పార్టీ బిజెపి పాల్గొన్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ధర్నాకు ఎందుకు బిజెపి పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఆఫ్ నాయకులు మద్దతు ప్రకటించలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ఎంతో నిశితంగా ఎక్కడ పొరపాటు లేకుండా కులగణ సర్వేను చేపట్టి బీసీల రిజర్వేషన్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ బీసీలకు 42 శాతం కేటాయించడం జరిగిందని అన్నారు. దేశంలో ఒక తమిళనాడు రాష్ట్రం తప్ప మిగతా రాష్ట్రాలలో ఎక్కడ కూడా ఇలాంటి గొప్ప నిర్ణయం ఏ రాష్ట్రం కూడా చేపట్టలేదని తెలంగాణ రాష్ట్రం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక వర్గానికి చెందినప్పటికీ ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42% రిజర్వేషన్ను కట్టుబడి పని చేస్తున్నాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ సోనియాగాంధీ తదితర పెద్దలకు తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం తీసుకున్న ఈ నిర్ణయం చూసి బిజెపి పాలిత రాష్ట్రాలు బుద్ధి నేర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తప్పుడు కేసులు పెట్టి బీసీల రిజర్వేషన్ బిల్లును కోర్టు కేసులు వేసి అడ్డుకుంటే టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పడానికి బీసీ ప్రజలు చైతన్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మరొకసారి నిరూపించడం జరిగిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లాల్లో వివిధ బిసి కుల సంఘాల నాయకులు ఐక్యమత్యంతో ఉండాలని కొంతమంది దుర్మార్గులు చేస్తున్న కుట్రలు కుతంత్రాలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ పెబ్బేరు గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యుగేందర్ గౌడ్, పెబ్బేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, వనపర్తి పట్టణ మాజీకౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజనగరంలో ఇందిరమ్మ ఇంటి మొదటి విడత బిల్లు మంజూరు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** వనపర్తి మున్సిపాలిటీ 12వ వార్డు రాజనగరంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఆకారపు జ్యోతి ప్రభుత్వ తరపున మంజూరైన ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లును అందుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఆకారపు జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇల్లు లేని తనకు ఇందిరమ్మ ఇంటి పట్టాను నాకు పిలిచి అందజేశారని, ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకుంటున్న తనకి మొదటి విడతగా లక్ష రూపాయలు బిల్లును అందుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని ఆకారపు జ్యోతి, భర్త ఆకారపు శ్యామ్ ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్తగోళ్ల శ్రీనివాసులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండెం కురుమూర్తి యాదవ్, చింతకాయల మన్యం, బాలకృష్ణ తో పాటు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి..

మాజీ ఎమ్మెల్యే ఆల



**దేవరకద్ర సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర రెడ్డి కోరారు. శనివారము నియోజకవర్గ పరిధిలో చిన్నచింతకుంట మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చిన్నచింతకుంట మండల ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామాల్లో ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు గ్యారెంటీలు 420 హామీలను ప్రజలకు గుర్తు చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామ,మండల స్థాయిలో మన వాయిస్ వినిపించాలంటే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆయన అన్నారు. అన్ని రంగాలలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కర్ణాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరి రాము, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న, ఇంటర్వ్యూలు

జిల్లా వైద్యాధికారి డా. రవికుమార్ నాయక్



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బస్తీ దవాఖానాల్లో మెడికల్ అధికారికి ఒప్పంద పద్ధతిన వైద్యాధికారి నియామకానికి ఈ నెల 29న,(సోమవారం) ఉ: 11 గంటలకు కలెక్టరేట్లో వాక్-ఇన్ ఇంటర్వ్యూలు ర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డా. రవి కుమార్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు కలెక్టరేట్లోని జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో ఉదయం:11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుతో పాటు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

# చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే యువతకు ఉద్యోగాలు లభిస్తాయి..

- అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభోత్సవం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): ప్రస్తుత ఆధునిక యుగంలో చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే యువతకు ఉద్యోగాలు లభిస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మల్లేపల్లి హైదరాబాద్ ఐ.టి.ఐ కళాశాల ప్రాంగణం నుండి నాలుగు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతోపాటు రాష్ట్రంలోని 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను వర్చువల్ గా ప్రారంభించారు. వనపర్తి లోని నాగవరం శివారులో ఐటిఐ కళాశాల ప్రక్కన రూపాయలు 6.76 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సైతం ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన ఎ.టి.సి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ .రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని దానితో పాటుగా సాంకేతికపరంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి జిల్లాలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు రూపాయలు 45.15 కోట్ల నిధులు ఖర్చవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వం 6.76 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే మిగతా నిధులు మొత్తం టాటా సంస్థ వారు భరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు కేవలం డిగ్రీలు పాస్ అయితే ఉద్యోగాలు రావడం లేదని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి టాటా సంస్థ వారితో మాట్లాడి పరిశ్రమలలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని శిక్షణ ద్వారా విద్యార్థులకు అందించి పరిశ్రమలలో ఉపాధి పొందే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలోని విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో చదువుకొని మంచి పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందాలని విద్యార్థులకు సూచించారు. మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి నిధులు మంజూరు చేశారని అవి ప్రస్తుతం టెండర్లు పూర్తి అయినందున త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలియజేశారు. చదువుకున్న నిరుద్యోగులకు వారి విద్యా, సాంకేతిక అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్రభుత్వం డిట్ అనే పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని నిరుద్యోగులు డీట్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకొని లబ్ధిపొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో టాటా సంస్థ వారితో సమన్వయం చేసుకొని సంవత్సర కాల వ్యవధిలోనే మల్లేపల్లిలో 4, రాష్ట్ర వ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభోత్సవం చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కేవలం థియరీ కొంత ప్రాక్టికల్ చదువులతో డిగ్రీలు పూర్తి చేస్తే ఉద్యోగాలు రావడంలేదని అందుకే టాటా సంస్థ వారితో ఒప్పందం చేసుకొని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా పరిశ్రమలలో ఉద్యోగులకు అవసరమైనటువంటి సాంకేతిక నైపుణ్యత అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో శిక్షణ ఇచ్చి కోర్సు పూర్తయ్యాక టాటా వారే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అన్నారు. విద్యార్థులకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో సీటు దొరికితే చదువు పూర్తి కాగానే ఉద్యోగం దొరికినట్లేనని విద్యార్థులకు భరోసా కల్పించారు. వనపర్తి జిల్లాకు త్వరలోనే ఇంజనీరింగ్ కళాశాల సైతం మంజూరు కాబోతుందని, జిల్లాలోని విద్యార్థులు మంచి చదువులు చదువుకొని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో సీట్లు పొందిన విద్యార్థులకు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు తన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు దాదాపు 40 కోట్లు ఖర్చవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వం పది శాతం నిధులు మంజూరు చేసి మిగిలిన 90 శాతం టాటా సంస్థ వారు ఖర్చు చేసి అన్ని ఆధునిక సాంకేతిక యంత్రాలు, పనిముట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఏటీసీలో ఆటోమేషన్, ఎలక్ట్రికల్ వెహికల్, రోబోటిక్ వంటి ఆధునిక కోర్సులు ఉన్నాయని, జిల్లాలోని విద్యార్థులు ఈ ఎ.టి.సి సెంటరు ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎ.టి.సి సెంటర్లో ఈ విద్యా సంవత్సరంలో 176 సీట్లు ఉన్నాయని, వచ్చే సంవత్సరం సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని విద్యార్థులు సాంకేతిక నైపుణ్య శిక్షణ పొంది ఉద్యోగాలు పొందాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో చేరిన విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): ప్రజలు ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం ఐ.డి.ఒ.సి ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు అదనపు కలెక్టర్ రెవెన్యూ సందర్శించారు. తీరొక్క పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మ ప్రతిమకు పూజలు చేసారు. రెవెన్యూ, క్రీడలు, ప్రణాళిక, ఆర్ అండ్ బి, సివిల్ సప్లై, ఎంప్లాయిమెంట్ ఉద్యోగులు బతుకమ్మ చుట్టూ బొడ్డెమ్మలు వేసి ఆటలు ఎంతో ఆకర్షించాయి. ఏ ఓ భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డివైఎస్ ఓ సుధీర్ రెడ్డి, డి సెక్షన్ సూపరిండెంట్ మదన్, ఏడి సర్వే బాలకృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి హాజరైన దారాసింగ్









చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) : చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ యువకులు ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్న బీపీఎల్ ప్రీమియం లీగ్ (బీపీల్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ గ్రామంలోని ఏడు జట్లు ౦ రాయల్ చాలెంజర్ (కెప్టెన్ అన్నదాస్ రాజు), సూపర్ స్టార్ (కెప్టెన్ సాయి), అంటార్స్ (కెప్టెన్ రంజిత్), రైసింగ్ స్టార్స్ (కెప్టెన్ రాము), క్యాపిటల్స్ (కెప్టెన్ కిరణ్), దక్కన్ చార్జెస్ (కెప్టెన్ వంశీ గౌడ్), స్ట్రీకర్ (కెప్టెన్ సందీప్) పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్కు ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు దారాసింగ్ హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం ఆయన స్వయంగా క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలి చేందుకు కృషి చేయాలన్నారు. విజయాన్ని సాధించాలని యువతకు సూచించారు. క్రీడాకారులు ఆడే ఆటను యూట్యూబ్ ద్వారా లైవ్ టెలికాస్ట్ చేస్తూ. క్రీడాకారులని. ప్రోత్సాహం అందిస్తున్నారు యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు.. కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ, వాల్మీకి మండల అధ్యక్షుడు ఉమేష్ నాయుడు, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దేవుని వెంకటేష్ మాదిగ, కాంగ్రెస్ నాయకులు మందడి కృష్ణ, హెూటల్ రాముడు, జె. శ్రీనివాసులు, బండారి కురుమూర్తి, డిఎస్ కృష్ణ, బిజెపి నాయకులు ఉగ్ర నరసింహ, తగరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బతుకమ్మ వేడుకలు



మహబూబ్ నగర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనం గా నిర్వహించారు. పరిశ్రమల శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, బి. సి.సంక్షేమ శాఖ., జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, లీగల్ మెట్రాలజీ, టి.ఎస్ రెడ్ కో, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలకు లయబద్ధంగా బతుకమ్మ ఆడారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలి

– రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను శనివారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ, వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తుంది అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కొరకు రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఇందులో ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకారుడు అనే పదానికి నిలువెత్తు నిర్వచనం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు పలు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న ధీర చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీది అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం పరితపించిన ప్రముఖుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు రాజేంద్రప్రసాద్, బీసి. సంక్షేమ శాఖాధికారి ముజాహిద్దీన్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు, సామాజికవేత్త రాజారాం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

??ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ నగరం లోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సిద్దాంతాలకు ఆకర్షితుడై రాజకీయాలలోకి వచ్చిన బాపూజీ , తెలంగాణ రాష్ట్రం కొరకు తనమంత్రి పదవికి రాజీనామా చేశారని, ఎందరు ముఖ్యమంత్రులు వచ్చి మంత్రి పదవి ఇస్తామని చెప్పినా ఆయన సున్నితంగా తిరస్కరించారని ఆయన గుర్తు చేశారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మూడుతరాల పాటు, తెలంగాణ ప్రజల హక్కుల కోసం , సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన చూపించిన మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ ఎనలేని సేవలను చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో బాపూజీ కీలకపాత్ర పోషించి, సాయుధ పోరాటం నుంచి రాజకీయ పోరాటం వరకు తన త్యాగస్ఫూర్తిని చాటారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన పట్టుదల, విశ్వాసం, తపన తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనే లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన చూపిన మార్గం, విలువలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని కోరారు. బాపూజీ ఆశయాల కోసం, సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాపూజీ చరిత్ర భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ సాధన కోసం ముందుండి పోరాడారని, సమైకాంధ్ర లో తెలంగాణకు అన్యాయం జరిగితే సహించలేక తృణప్రాయంగా తన మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి దాయక జీవితం తర తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ పేరున వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, బిసి సంక్షేమ అధికారులు, శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా



**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27:**గద్వాల జిల్లా కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహానీయుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్,అజిత్, నాయబ్ తాసిల్దార్, నాగేష్ మరియు కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరశురామవతారంలో శ్రీనివాసుడు భక్తులకు దర్శనం

–శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి ఘనంగా గరుడ వాహన సేవ



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** మక్తల్ పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.
శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలలో 6వరోజు స్వామివారు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు వంశి జోషి, కౌశిక్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి తెల్లవారుజామున పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయానికి పెద్ద సంఖ్యలో విచ్చేసి పరశురామ అవతారంలో దర్శనమిస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేస్తున్నారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తాలను పల్లకిలో తీసుకువెళ్లి గరుడ వాహనంపై ఉంచి పూజలు చేసి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న భక్తులు, బ్రాహ్మణులు,బ్రాహ్మణ మహిళలు గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య గరుడ వాహనంపై శ్రీ శ్రీనివాసుడి ఊరేగించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలచే సంగీత సేవ, చిన్నారులచే నృత్య సేవ ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీనివాసుడు ఒక్కొక్క అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈరోజు బ్రాహ్మణవాడలో కొలువు తీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పరశురామవతారంలో దర్శనమిచ్చారు. కావున భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ లో ఆడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం





**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బాలికల ఐటీఐ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ బాలుర బాలికల ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వర్చువల్ ద్వారా ప్రారంభించగా, మహబూబ్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి లు స్వయంగా హాజరై, రెండు కేంద్రాలను భౌతికంగా ప్రారంభించారు. ఇండస్ట్రీ 4.0 ఆధారిత ఉద్దేశ్యపూర్వకంగా ఏర్పాటుచేసిన ఈ ఏ టిసి యువతకు ఆధునిక సాంకేతిక విద్యను అందించేందుకు తోడ్పడతాయి. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు పెరగడం, టెక్నాలజీలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మన తెలంగాణా లో విద్యార్థులకు అధునాతన సాంకేతిక శిక్షణ అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటిసి సెంటర్ లను ప్రారంభించుకున్నామని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది స్కిల్స్ మ్యాన్ పవర్ అవసరముందని, అందుకు తగినంత స్కిల్స్ మ్యాన్ పవర్ ప్రపంచంలో అందుబాటులో లేదన్నారు. టాటా సంస్థ సహాకారంతో రాష్ట్ర వ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసుకున్నామని, ఈ సెంటర్ ద్వారా మన యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ తో అనుసంధానం చేసి ఎటిసి లో చదివిన ప్రతి ఒక్కరికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు సైతం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది లోగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎటిసి సెంటర్ ను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎటిసి సెంటర్ నందు శిక్షణ పొందిన ప్రతి ఒక్క విద్యార్థికి దేశ విదేశాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఎటిసి సెంటర్ లలో చేరి చదివే విద్యార్థులకు వచ్చే సంవత్సరం నుంచి రూ.2000 రూపాయల స్టైఫండ్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. బి టెక్ లాంటి ఖర్చుతో కూడుకున్న కోర్సులు కాకుండా ఐటిఐ లాంటి కోర్సులలో చేరి నైపుణ్య శిక్షణ పొందితే టాటా కంపెనీ కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు ఎటిసి సెంటర్ దగ్గరకే వచ్చి కోర్సు పూర్తి చేయకముందే విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తాయని ఆయన చెప్పారు . జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ. ఈ ఏ టిసి ల ద్వారా మహబూబ్ నగర్ జిల్లాలోని యువత భవిష్యత్తులో ప్రపంచ స్థాయి అవకాశాలు అందుకోవడంలో ఇది ఒక పెద్ద అడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎటిసి సెంటర్ బాలుర ప్రిన్సిపాల్ శాంతయ్య, ఏ.టి.సి.సి సెంటర్ బాలికల ప్రిన్సిపాల్ గోపాల్ నాయక్, ఐ ఎంసి టి-గేట్ చైర్మన్ కావలి శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీ జంగయ్య, టి-గేట్ సభ్యులు, నాగరాజు, టీ జీ ఐ సి జోనల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శనేశ్వర స్వామికి అభిషేక పూజలు

-పరమ శివునికి మహాన్యాస రుద్రాభిషేకాలు



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** శ్రీ విశ్వవసు సంవత్సరం ఆశ్వీజ మాసం శుక్ల పక్షం శనివారం బీజినేపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలోని శనేశ్వర స్వామికి భక్తులచే ప్రత్యేక పూజలు, అభిషేఖాలు, తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితమని, భక్తులు ప్రతి మాసంలో శనివారం అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించినా విశేష ఫలితం ఉంటుందని అన్నారు.బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులు సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేక పూజలు, అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రోచరణాలతో చేశారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి అర్చనపూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీరశేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు ఉమమహేశ్వర్, శాంతికుమార్ సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందే విధంగా సేవలందించాలి..




**కృష్ణ, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి)** పోలీసులు ప్రజల మన్ననలు పొందేలా సేవలందించాలని నారాయణపేట డిఎస్పి నలుపు లింగయ్య చెప్పారు. శనివారం వార్షిక తనిఖీల భాగంగా మండల పోలీస్ స్టేషన్ ను తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై ఎంఎస్ నవీద్ డిఎస్పీకి పూల మొక్క అందించి స్వాగతం పలికారు, పోలీస్ స్టేషన్లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, సిబ్బంది పనితీరు మొదలైన వాటిని పరిశీలించారు, ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతయుతమైందని విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు ప్రజల మన్ననలు పొందుకోవాలని, ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా మరింత కృషి చేయాలని ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. చట్ట ప్రకారం సమయానికి కేసుల పరిష్కారం ప్రజలకు మెరుగైన సేవలందించడంలో శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో నూతన పద్ధతులను అవలంబించాలని సూచించారు, అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు, ఈ తనిఖీలో మక్తల్ సీఐ రామ్ లాల్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హమాలీలకు దసరా పండుగ బోనస్



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పౌర సరఫరాల సంస్థ మహబూబ్ నగర్, జడ్చర్ల , దేవరకద్ర మండల స్టాక్ పాయింట్లలో పని చేస్తున్న హమాలీలకు దసరా పండుగను పురస్కరించుకొని వారికి రూ. 7,500/- బోనస్ రూపంలో రూ. 900/- ఒక కిలో స్వీట్ బాక్స్, అదేవిదంగా ఒక్కొక్కరికి 2 జతల యూనిఫామ్ డ్రెస్సులను జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తన ఛాంబర్ లో శనివారం రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన జిల్లాలోని వివిధ గోడౌన్ లలో పని చేస్తున్న 50 మంది హమాలీలకు దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతి దసరా నాడు ఈ కార్యక్రమం ను రాష్ట్రం లోని అన్ని జిల్లాలలోని హమాలీలకు తగిన గౌరవం తో సత్కరిస్తుందని ఆయన చెప్పారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం లో మీరు కూడా ఒక భాగం కాబట్టి ప్రభుత్వం సూచనలు మేరకు జరిగింది. ఈ కార్యక్రమం లోది పౌర సరఫరాల సంస్థ డి. ఎం. ఏ రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప. శ్రీనివాస్, ఎం .ఎల్. ఎస్.పాయింట్ ఇంచార్జి లు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం


**రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**
**జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు**
**పర్యాటక దినోత్సవం సందర్భంగా వకృత్వం, వ్యాస రచన, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్ లు, మెమోంటోలు ప్రదానం**
**ఆకట్టుకున్న విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**




**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అనేక దర్శనీయ స్థలాలు, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, ప్రత్యేకించి నల్లమల అటవీ ప్రాంతం, జూరాల ప్రాజెక్టు, పిల్లలమర్రి, సోమశిల, కోయిల్ సాగర్, సరళ సాగర్, జోగులాంబ శక్తిపీఠం, కురుమూర్తి, మన్యంకొండ వంటి అనేక ప్రసిద్ధ దేవాలయాలు, సందర్శించే స్థలాలు ఉన్నాయని తెలిపారు. అలాగే సంస్థానాధీశులు కట్టించిన అనేక కోటలు జిల్లాలో ఉన్నాయని, ప్రకృతి రమణీయ స్థలాలు, వ్యూ పాయింట్స్ సైతం అనేక ఉన్నాయని తెలిపారు. నిత్య జీవితం లో బిజీ జీవితం నుండి ఆహ్లాదం కొరకు పర్యాటక ప్రాంతాల ను సందర్శిస్తారని అన్నారు. పర్యాటక ప్రదేశాల ద్వారా ప్రాచీన చరిత్ర, వారసత్వ సంపద, సంస్కృతి భావి తరాలకు తెలుస్తుందని అన్నారు. పర్యాటక ప్రదేశాలలో స్వచ్చత, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని, పర్యాటక ప్రాంతాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంటేనే ఎక్కువ మంది వస్తారని తెలిపారు .జిల్లా పర్యాటకశాఖ అధికారి అధికారి పి.శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి పి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27 న ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పర్యాటక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ పర్యాటక సంస్థ 1980 లో ఏర్పాటు చేసినట్లు,అప్పటి నుండి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రం పిల్లల మర్రి లో ఇటీవల ప్రపంచ సుందరీమణులు సందర్శించారని, బతుకమ్మ ఉత్సవాల లో భాగంగా పర్యాటక కేంద్రం పిల్లల మర్రి లో ఈ నెల 22 న బతుమ్మ నిర్వహించినట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతాలు ప్రభుత్వ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తాయి అన్నారు. పిల్లల మర్రి పర్యాటక ప్రాంతం, మయూరి ఎకో పార్క్ అభివృద్ధికి, కోయిల్ సాగర్ లో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని కౌసర్ జహాన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ డి.ఏం. రవి నాయక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్, డి.ఆర్.డి. ఏ అదనపు పి.డి.శారద, టి. ఎన్.జి.ఓ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాల కేంద్రం విద్యార్థిని లు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. టి.ఎస్.ఎస్ కళాకారులు మహబూబ్ నగర్ పర్యాటకం పాటలు పాడారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వివిధ పాఠశాలలకు,కళాశాలలకు,సన్నిధి అనాథ శరణాలయం (రెడ్ క్రాస్ ) కు చెందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెమెంటో లను ప్రధానం చేశారు.

# కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు**
**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ**



**కల్వకుర్తి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత 6 రోజులుగా 37వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళ సంఘం ఆధ్వర్యంలో 108 మంది మహిళలచే ఏర్పాటు చేసిన మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి కమిటీ సభ్యులు, సంఘం నాయకులు పూర్ణ కుంభం, సన్నాయి మేళంతో స్వాగతం పలికారు. దేవలయంలో ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



వైభవంగా నిర్వహించడం అభినందనీయమని, ఈ ఉత్సవాలు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఆనతరం మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ లను దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆదే విధంగా భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కే గోవర్దన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఘనం గా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా అధికారులు, ఉద్యోగులు, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా శిశు, సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం, సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు పి శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్, కలెక్టరేట్ ఏ.ఓ. సువర్ణ రాజ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

**-ఆరవ రోజు లలితా దేవి అలంకరణలో మాత దర్శనం**
**-విశేష పూజల అనంతరం మహానీరాజనం సమర్పణ**
**-పూజల్లో పాల్గొన్న డీఎస్పీ శ్రీనివాస్**



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆరవ రోజు లలితాదేవి అలంకరణలో మాత భక్తులకు మాత దర్శన భాగ్యం అయ్యింది. నాగర్ కర్నూల్ డి ఎస్పీ శ్రీనివాస్ కన్యాకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సాయంకాలం ప్రదోష పూజ, పల్లకి సేవ, డోలో ఉత్సవం నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నరు.

## తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**-అమ్మ వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉంది**
**-ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27ప్రజా జ్యోతి** తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందిని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అన్నారు. శనివారం తుల్జా భవాని ఆలయంలో కుటుంబ సమేతంగా ఎస్పీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి దసరా పండుగను ఆనందం జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐ అశోక్ రెడ్డి, ఎస్.ఐ. గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు నవీన్ హొదేకర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గారు కుటుంబ సమేతంగా అమ్మ వారి దర్శనానికి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సతీష్, సంతోష్ , రాఘవ, రమేష్, జి. శ్రీనివాసులు, అభిలాష్, గోవింద్ జి తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల

సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గోపాల్ పెద్దింటి రామకృష్ణ

**దామరగిద్ద సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ సంక్షోభానికి కారణమవుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని రైతులకు పిలుపునిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 30 న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే పత్తి రైతుల సదస్సును జయప్రదం చేయాలని శనివారం దామరగిద్ద మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గోపాల్ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ పత్తి పంటకు కనీసం మద్దతు ధరలను 10,075 గా నిర్ణయించాలన్నారు. పత్తి దిగుమతి పై 11% కన్నా జీరో సుంకంగా మార్చడాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం సమగ్ర ఉత్పత్తి ఖర్చుల ప్రతిపాదికన ప్రకారం వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. ఎరువులు విత్తనాలు ఉత్పత్తి పరికరాలపై తగ్గించిన 87,339 కోట్ల సబ్సిడీలను పునరుద్ధరించాలన్నారు. కార్పొరేట్లకు ఉపయోగపడే నూతన వ్యవసాయ మార్కెట్ చట్టని రద్దు



వెంటనే చేయాలన్నారు. రైతుల బ్యాంకు రుణాలు అన్నింటిని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గోపాల్ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పెద్దింటి రామకృష్ణ వ్యవసాయ రైతు సంఘం (ఏఐఏడబ్ల్యూయు) జిల్లా కార్యదర్శి ఆంజిలయ్య గౌడ్ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్)జిల్లా నాయకులు తాయప్ప వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సాయి పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మధు పివై ఎల్ నాయకులు సంతోష్ నరసింహ ఏఐఏడబ్ల్యూయు ఏఐయుకెఎస్ అశోక్ నర్సిములు కిష్టప్ప రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ఫలితమే బీసీలకు 42 రిజర్వేషన్లు

-ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** సుదీర్ఘ పోరాట ఫలితంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42రిజర్వేషన్లను అమలు చేస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేసిందని ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ అన్నారు. ఉమ్మడి పాలమూరు బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చరిత్రాత్మకమైన ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,ఆలస్యంగా నైనా రాష్ట్రంలోని రెండు కోట్ల మంది బీసీలకు న్యాయం జరిగిందని ఇది బీసీలు సాధించిన విజయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుభం మల్లేష్ గౌడ్, నిరంజన్ యాదవ్, గొడుగు రాజు, సుధాకర్ గౌడ్, శేష లక్ష్మయ్య,కాళ్ల చైతన్య పాల్గొన్నారు.

## మట్టి రోడ్డుకు మరమ్మతులు చేయించిన ఎస్సై దివ్య రెడ్డి



**పెబ్బేరు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి మండలంలోని శేరుపల్లి మధ్యలో ఉన్న వాగులో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెబ్బేరు మండలం చెలిమిల్ల - శ్రీరంగాపురం మండలం శేరుపల్లి శివారులో గల హై లెవెల్ బ్రిడ్జి పక్కన మట్టి రోడ్డు కోతకు గురవుతుందని సమాచారం తెలుసుకున్న పెబ్బేరు రెండో ఎస్ ఐ దివ్య రెడ్డి శనివారం సంతకు వచ్చే ప్రజలకు, వ్యాపారస్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా జెసిబిని పిలిపించి మట్టి రోడ్డుకు మరమత్తులు చేయించారు. దీంతో ప్రయాణికులు, చుట్టు పక్కల గ్రామస్తులు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట హెడ్ కానిస్టేబుల్ వెంటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ ప్రదీప్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం జలాశయానికి పెరిగిన వరద



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వస్తున్న వరదతో శ్రీ శైలం జాలాషయానికి భారీ వరద కొనసాగుతుంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు 12 అడుగులమేరఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# ఎన్నికల వాగ్దానాలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం...



మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్...
నేటి అచ్చంపేట జనగర్జన సభను విజయవంతం చేద్దాం..

**కల్వకుర్తి సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విమర్శించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి గదినెక్కిందని అన్నారు.ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసేందుకు ప్రజలు రైతులు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి



జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నేడు అచ్చంపేటలో జరగనున్న జనగర్జన సభకు మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని తెలిపారు.నల్లమల జనగర్జన సభకు నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు హాజరై సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం,మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, కాటన్ మిల్లు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, బన్నే శ్రీధర్,భీముడు, తదితరులు పాల్గొన్నారు..

## కోనసీమ వైసీపీలో కుంపట్లు

వైఎస్సార్‌సీపీ ప్రకటించిన రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల పదవుల జాబితాలో అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కొంత మందికి పదవులను కేటాయించింది అధిష్టానం.. ఈ పదవుల పంపకంపై అసంతృప్తి జ్వాలలు రేకెత్తుతున్నాయన్న చర్చ జరుగుతోంది.. చాలా నియోజకవర్గాల్లో పార్టీలో ఎప్పటి నుంచో జెండా మోస్తున్నవారిని పక్కన పెట్టి కేవలం నియోజకవర్గ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న వారికి అనుకూలంగా ఉన్నవారికే కట్టబెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అమలాపురం నియోజకవర్గ పరిధిలో అయితే పదవులన్నీ కేవలం మాజీమంత్రి, ప్రస్తుత అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త పినిపే విశ్వరూప్‌కు అనుకూలమైన వారికే దక్కాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని పక్కనపెట్టిన అధిష్టానం కనీసం పార్టీలో సీనియర్ల అభిప్రాయం కూడా తెలుసుకోకుండా ఏకపక్షంగా పదవులు కట్టబెడుతోందంటూ మండిపడుతున్నారు. దీనిపై ఎవ్వరూ బహిరంగంగా స్పందించకున్నా లోలోన రగిలిపోతున్నారు. సుదీర్ఘ కాలంగా పార్టీలో ఉంటూ పార్టీ కోసం పాటుపడిన వారు చాలా మంది ఉన్నారని, కానీ వారికి ఇప్పటికీ చేదు అనుభవమే ఎదురవుతోందని వాపోతున్నారట.. ఇలా అయితే పార్టీ ఎలా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.ఇటీవలే అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో పలు హోదాల్లో 19 మందికి పదవులు ఇచ్చింది.. అయితే వీటిలో ఒకే కుటుంబంలోను, కొంత మంది నాయకులకు అనుకూలమైన వారికి పదవులు కట్టబెట్టారని ఆపార్టీలోని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారట.. జిల్లాలో అగ్రభాగం జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గానికి ఆరు పదవులు కేటాయించింది.. అయితే ఇందులో లోపాలను ఆపార్టీ నాయకులే ఎత్తిచూపుతున్న పరిస్థితి ఉత్పన్నమవుతుంది..ఉదాహరణకు స్టేట్ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ, స్టేట్ బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ పదవులు ఒకే కుటుంబంలోని వారికే పదవులు కేటాయించారని, పార్టీలో పనిచేసేవారు ఎవరూ లేకనే ఒకే కుటుంబంలో రెండు పదువులు కట్టబెట్టారా అంటూ కొంతమంది వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. ఇదే నియోజకవర్గంలో ఇచ్చిన పదవుల్లో ఓ మహిళా నాయకురాలిపై కూడా విమర్శలు ఎక్కుపెడుతున్నారు. భర్త ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూటమి నాయకులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతుంటారని, ఆయన భార్య ఇంతకు ముందు పార్టీ కోసం ఏం కష్టపడిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇలా పదవులపై ఆ పార్టీలోనే అసంతృప్తి సెగలు వెళ్లగక్కుతున్నారు.. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసేవారికి మొండిచేయిచూపడం ఇప్పడేమీ కొత్తకాదని పలువురు ఆపార్టీ నాయకులు చర్చించుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వారికి పార్టీలో నేటికీ గుర్తింపు లభించడంలేదని సుదీర్ఘకాలంగా పార్టీలో పాటుపడుతున్నవారిని ఇంకెప్పుడు గుర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట..